# NINTH CLASS MODEL PAPER (AP)

## SUMMATIVE ASSESSMENT - 1

### SOCIAL STUDIES PAPER - I (Telugu Version)

**Time: 2 Hr. 45 Min.** **PART - A and B** **Max.Marks: 40**

సూచనలు:

1. 15 నిమిషాల సమయం ప్రశ్నపత్రం చదవడానికి కేటాయించాలి.
2. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
3. పార్ట్ - A లోని ప్రశ్నలకు సమాధానాలు ప్రత్యేకంగా ఇచ్చిన జవాబుపత్రంలో రాయాలి.
4. ప్రశ్నపత్రంలో 4 సెక్షన్‌లు, 33 ప్రశ్నలు ఉంటాయి.
5. సెక్షన్ - III లోని ప్రశ్నలకు అంతర్గత ఎంపిక ఉంటుంది.
6. జవాబులను స్పష్టంగా, గుండ్రంగా రాయాలి.

సమయం: 2 గంటలు **పార్ట్ - A** మార్కులు: 30

**సెక్షన్ - I**

సూచనలు: **i)** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **$4 \times 1 = 4$**

**ii)** ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.

**1.** ద్రవీభవనం అంటే ఏమిటి?

**2.** ఆల్ఫ్రెడ్ వెజినర్ కనుక్కున్న సిద్ధాంతం ఏది?

**3.** మన చుట్టుపక్కల ప్రాంతాల్లో రాబందులు కనుమరుగవడానికి కారణాలు తెలపండి.

**4.** పర్యావరణ కాలుష్యానికి ఏవైనా రెండు కారణాలు రాయండి.

**సెక్షన్ - II**

సూచనలు: **i)** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **$5 \times 2 = 10$**

**ii)** ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

**5.** భూమికి గల ఆవరణాలు ఎన్ని? అవి ఏవి?

**6.** కింది పట్టికను పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

| జలపాతం | ఎత్తు | నది పేరు | దేశం |
|---|---|---|---|
| ఏంజెల్ | 979 | చురన్ | వెనెజులా |
| టుగేలా | 947 | టుగేలా | దక్షిణాఫ్రికా |
| జోగ్ | 253 | శరావతి | భారతదేశం |

ఎ) దక్షిణ అమెరికాలోని జలపాతం ఏది?

బి) జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?

**7.** ఖండ ఫలకలు ఎలా ఏర్పడ్డాయి? అవి అంతిమంగా ఎలా అంతరించిపోయాయి?

**8.** కింది పటాన్ని పరిశీలించి మీ విశ్లేషణను రాయండి.




**9.** పర్యావరణ పరిరక్షణ కోసం రెండు సూచనలు చేయండి.

## సెక్షన్ - III

**సూచనలు: i)** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **4 × 4 = 16**

**ii)** ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు.

**iii)** ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక ఉంటుంది.

**10.** **a)** భూమి లోపలి పొరల గురించి రాయండి.

**(లేదా)**

**b)** నదీ ప్రభావం వల్ల ఏర్పడే భూస్వరూపాలను పేర్కొనండి.

**11.** **a)** భూమి మీద కోట్లాది జంతువులు, వృక్షజాలం, సూక్ష్మజీవులతో పాటు మనం నివసిస్తున్నాం. ఈ భూమి మీద మానవాళి సుమారుగా లక్ష సంవత్సరాల కిందట ఉద్భవించింది. ఇతర జంతువుల మాదిరి కాకుండా మనుషులు భూమిని మరింత మెరుగైన నివాస ప్రదేశంగా చేయడానికి కృషి చేస్తున్నారు. మనం మారడానికి, పరిసరాలను మార్చడానికి నిరంతరం కృషి చేస్తున్నాం. అన్నిటికీ మించి భూమిని, మన కార్యకలాపాలను అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తూ మెరుగైన జీవనం కోసం కృషి చేస్తున్నాం.

పై పేరా చదివి భూమి మీద జీవపరిణామంపై మీ వివరణ రాయండి.

**(లేదా)**

**b)** భూమి మీద అధిక శాతం జీవులు నీటిలో ఉన్నాయి. నీటిలో ఉన్న అన్ని జీవాలను గుర్తించే ప్రక్రియను మానవులు ఇంకా పూర్తి చేయలేదు. పురాతన కాలం నుంచి మానవులు తమ ఆహారం, జీవనోపాధి కోసం సముద్రాలపై ఆధారపడుతున్నారు. అనంతమైన ఉప్పు, మత్స్య సంపదను సముద్రాలు అందిస్తాయి. ఇసుక, గులకరాళ్లు లాంటి వాటిని ఇళ్ల నిర్మాణం, పరిశ్రమల్లో ఉపయోగిస్తారు. క్లోరిన్, ఫ్లోరిన్, అయోడిన్ లాంటి ఖనిజాలను మానవులు సముద్రాల నుంచి వెలికితీస్తున్నారు. సముద్ర అలలతో విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. సముద్ర గర్భం నుంచి చమురును వెలికి తీస్తున్నారు. సముద్రం నుంచి ముత్యాలు, రత్నాలు కూడా లభిస్తాయి. శతాబ్దాలుగా సముద్ర తీరాల్లో నాగరికతలు వెల్లివిరిశాయి. సముద్రంపై ప్రయాణాలు కారణంగా దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు ఏర్పడ్డాయి.

పై పేరాను చదివి 'వనరులుగా మహాసముద్రాలు' అనే అంశంపై వ్యాఖ్యానించండి.

**12.** **a)** కింది పట్టికను చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

| పొర | ఎత్తు కి.మీ.లలో | అంశాలు లేదా మూలకాలు | గుణాలు |
|---|---|---|---|
| ట్రోపో ఆవరణం | అన్నిటికంటే కింది పొర, ధ్రువాల వద్ద మందం 8 కి.మీ., భూమధ్యరేఖ వద్ద మందం 18 కి.మీ., సరాసరి మందం 13 కి.మీ. | 75% వాయువులతో నిండి ఉంది. తేమను, దుమ్ముధూళి కణాలను కలిగి ఉంటుంది. | ద్రవీభవనం, బాష్పీభవనం, అవపాతం అన్నీ ఈ పొరలోనే ఏర్పడతాయి. |
| స్ట్రాటో ఆవరణం | 18 - 50 కి.మీ. | ఓజోన్ పొరను కలిగి ఉంది. మేఘాలు ఈ పొరలో ఏర్పడవు. | జెట్ విమానాలు ఈ ఆవరణంలో ప్రయాణిస్తాయి. |
| మీసో ఆవరణం | 50 - 80 కి.మీ. | వాయువులు ఉండవు. | ఉల్కలు, తోకచుక్కలు ఈ పొరలోకి రాగానే మండుతాయి. |
| థర్మో ఆవరణం | 80 - 400 కి.మీ. | విద్యుదావేశం కలిగిన అయాన్‌లు అనే కణాలు ఉంటాయి. | రేడియో తరంగాల ప్రసారానికి ఉపయోగపడతాయి. |
| ఎక్సో ఆవరణం | అన్నిటికంటే పై పొర | మనకు తెలిసింది చాలా తక్కువ. | మనకు తెలిసింది చాలా తక్కువ. |

ఎ) వాతావరణంలో అన్నిటికంటే పై పొర ఏది?

బి) ఏ పొరలో ఓజోన్ పొర ఉంది?

సి) అవపాతం ఏ పొరలో జరుగుతుంది?

డి) స్ట్రాటో ఆవరణం పరిధి ఎంత?

**(లేదా)**

**b)** కింది పట్టికను పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

| అడవుల రకాలు | విస్తరించిన దేశాలు | పెరిగే చెట్లు | జంతువులు |
|---|---|---|---|
| ఉష్ణ మండల సతత హరిత అడవులు | భూమధ్య రేఖ ప్రాంతం | ఎర్ర చందనం, ఎబోని, మహాగని | విషపూరిత సర్పాలు, ఏనుగులు, కోతులు, పులులు |
| సమశీతోష్ణ మండల సతత హరిత అడవులు | ఆగ్నేయ అమెరికా, దక్షిణ చైనా, ఆగ్నేయ బ్రెజిల్ | ఓక్, పైన్, యూకలిప్టస్ | నక్క, పులులు, తోడేలు |
| మధ్యధరా ప్రాంత అడవులు | ఇటలీ, గ్రీకు | నిమ్మజాతి, అంజీర, నారింజ, ఆలివ్స్ | తక్కువ జంతుజాలం |
| ఉష్ణ మండల ఆకురాల్చే అడవులు | రుతుపవన ప్రాంతాలు, భారతదేశం, ఉత్తర ఆస్ట్రేలియా | సాల్, టేకు, వేప, సీసమ్ | నక్క, తోడేలు, పులి |

ఎ) ఏ ప్రాంతంలో ఉష్ణ మండల సతత హరితారణ్యాలు ఉంటాయి?

బి) ఓక్, పైన్ చెట్లు ఏ అడవుల్లో పెరుగుతాయి?

సి) తక్కువ జంతుజాలం ఉండే అడవులు?

డి) ఏ అడవులను రుతుపవన అడవులు అని కూడా అంటారు?

**13.** మీకు ఇచ్చిన ప్రపంచ అవుట్‌లైన్ పటంలో కింది ప్రాంతాలను గుర్తించండి.

**a)** 1. బ్రెజిల్ 2. ఇటలీ 3. జపాన్ 4. యూఎస్ఏ

**(లేదా)**

**b)** 5. ఇంగ్లండ్ 6. గ్రీస్ 7. ఆస్ట్రేలియా 8. భారతదేశం

| సమయం: 30 నిమిషాలు | **పార్ట్ - B** | మార్కులు: 10 |
|---|---|---|

సూచనలు: **i)** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. $20 \times \frac{1}{2} = 10$

**ii)** ప్రతి ప్రశ్నకు ఇచ్చిన నాలుగు ఐచ్ఛికాల్లో సరైన దాన్ని ఎంపిక చేసుకొని దాన్ని సూచించే అక్షరాన్ని బ్రాకెట్‌లో రాయండి.

**iii)** దిద్దిన, కొట్టివేసి రాసిన జవాబులకు మార్కులు ఇవ్వరు.

**iv)** ప్రతి ప్రశ్నకు $\frac{1}{2}$ మార్కు.

## సెక్షన్ - IV

**14.** భారతదేశం ఏ అర్ధగోళంలో ఉంది? ( )

A) దక్షిణ ధ్రువం B) పూర్వార్ధ గోళం

C) పశ్చిమార్ధ గోళం D) ఏదీకాదు

**15.** జలచక్రంలో కొన్ని దశలను ఇచ్చారు. వాటిని వరుస క్రమంలో అమర్చండి. ( )

i) అవపాతం ii) బాష్పీభవనం

iii) ఉపరితల ప్రవాహం iv) ద్రవీభవనం

A) i, ii, iii, iv B) i, iii, ii, iv C) ii, i, iii, iv D) ii, iv, i, iii

**16.** అక్షాంశాల సంఖ్య ( )

A) 90 B) 180 C) 320 D) 360

**17.** సముద్ర ప్రవాహాలు వేటి వల్ల ప్రభావితమవుతాయి? ( )

A) లవణీయత B) నీటి సాంద్రతలో వ్యత్యాసాలు

C) మంచు కరగడం D) అన్నీ

**18.** అక్షాంశాల గురించి కిందివాటిని పరిశీలించండి. ( )

ఎ) అక్షాంశాలు అర్ధవృత్తాలు

బి) మొత్తం అక్షాంశాల సంఖ్య 360

A) ఎ మాత్రమే సరైంది B) ఎ, బి సరైనవి

C) ఎ, బి సరైనవి కావు D) బి మాత్రమే సరైంది

**19.** ఆక్స్‌బౌ సరస్సులు వేటి ప్రభావం వల్ల ఏర్పడతాయి? ( )

A) హిమానీ నదాలు B) గాలులు C) తరంగాలు D) నదులు

**20.** కిందివాటిలో సరైంది? ( )

A) భూమి మీద ఉన్న నీటిలో 97.25% మంచి నీరు

B) అట్లాంటిక్ మహాసముద్రం ఉత్తర అమెరికా, యూరప్‌లను వేరుచేస్తుంది

C) ఖండపు అంచులో మత్స్య సంపద చాలా ఎక్కువ

D) జావా అఖాతం హిందూ మహాసముద్రంలో ఉంది

**21.** సహజ వనరుల దోపిడీ దేనివల్ల జరుగుతుంది? ( )

A) పారిశ్రామికీకరణ B) తక్కువ జనాభా C) నవీకరణ D) అన్నీ

**22.** ఏ చెట్లు హిమాలయాల్లో విస్తారంగా కనిపిస్తాయి? ( )

A) కోనీఫెరస్ B) రోజ్‌వుడ్ C) టేకు D) యూకలిప్టస్

**23.** చినూక్ పవనాలు ఏ ప్రాంతానికి చెందినవి? ( )

A) ఉత్తర అమెరికా B) యూరప్ C) ఆసియా D) ఆఫ్రికా

**24.** గ్రీకు పదం ఓరోస్ (oros) అంటే ( )

A) పర్వతం B) భూమి C) నేల D) పరిభ్రమణం

**25.** మానవాళికి ఓజోన్ పొర అత్యంత ఆవశ్యకమైంది. ఎందుకు? ( )

A) ఇది అతినీలలోహిత కిరణాల నుంచి రక్షిస్తుంది.

B) ఇది పంటల దిగుబడిని పెంచుతుంది.

C) ఇది వాయు ప్రవాహాలను నియంత్రిస్తుంది.

D) ఇది భూతాపాన్ని పెంచుతుంది.

**26.** వాతావరణంలో ఆక్సిజన్ పరిమాణం 78% ఉంటే ( )

ఎ) వస్తువులకు తేలికగా మంటలు అంటుకుని ప్రమాదకరంగా కాలిపోతాయి.

బి) ఇది అడవి కార్చిచ్చుకు కారణమై వృక్షజాలం నిర్మూలనకు దారితీస్తుంది.

A) బి మాత్రమే సరైంది B) ఎ మాత్రమే సరైంది

C) ఎ, బి సరైనవి D) ఎ, బి సరైనవి కావు

**27.** గాలి నిదానంగా వీచి హాయిగా ఉండటాన్ని ఏమని పిలుస్తారు? ( )

A) గాలులు B) సమీరం C) తుపాను D) సైక్లోన్

**28.** పశ్చిమ పవనాలు ఏ రకానికి చెందినవి? ( )

A) ప్రపంచ పవనాలు B) కాలాన్ని బట్టి వీచే పవనాలు

C) తుపాను గాలులు D) స్థానిక పవనాలు

**29.** వాతావరణంలో హైడ్రోజన్ శాతం ( )

A) 78% B) 76% C) 74% D) 70%

**30.** వాతావరణంలో సంతృప్త స్థాయి ( )

A) సాపేక్ష ఆర్ద్రత 100% ఉన్నప్పుడు B) సాపేక్ష ఆర్ద్రత 90% ఉన్నప్పుడు

C) సాపేక్ష ఆర్ద్రత 80% ఉన్నప్పుడు D) సాపేక్ష ఆర్ద్రత 70% ఉన్నప్పుడు

**31.** ఎల్‌నినో, లానినో భారతదేశంలో ఏ రుతుపవనాలను ప్రభావితం చేస్తాయి? ( )

A) నైరుతి B) ఈశాన్య C) వాయవ్య D) ఆగ్నేయ

**32.** భూమిపై కాలాలు ఏర్పడటానికి కారణం? ( )

A) భూమి తన చుట్టూ తాను తిరగడం

B) భూమి చుట్టూ చంద్రుడు తిరగడం

C) భూమి సూర్యుడి చుట్టూ తిరగడం

D) భూమి తన అక్షంపై వంగి తిరగడం

**33.** వాణిజ్య విమానాలు ఏ ఆవరణంలో ప్రయాణిస్తాయి? ( )

A) ట్రోపో ఆవరణం B) స్ట్రాటో ఆవరణం

C) మీసో ఆవరణం D) థర్మో ఆవరణం

రచయిత: ఎస్.వి.కృష్ణారెడ్డి

www.pratibha.eenadu.net
www.pratibha.eenadu.net